**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.12.2018.**

# <u>కారులోని ఇంజన్‌లను దొంగిలించిన నిందితునకు రెండు కేసులలో మూడు నెలలు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం మరియు పటమట పోలీస్‌స్టేషన్‌లలో **నమోదైన క్రైం.నెంలు.405/2018 మరియు 534/2018 సెక్షన్ 379 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన విశాఖపట్నం, మధురవాడ మండలంకు చెందిన పోతిన పవన్‌కుమార్(20)పై ది.06.12.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రెండు కేసులలో మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామంలో ది.07.08.2018న ఎపి16టిడి1849 నెంబరు గల టాటా ఎసి వ్యానును షేక్ ఎన్.యమ్.టి షరీఫ్ అను అతను తన ఇంటి ముందు రాత్రి సమయంలో పార్క్ చేయగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వ్యానులోని ఇంజన్‌ను దొంగిలించడం జరిగింది.

పటమట, అటోనగర్, 100 అడుగుల రోడ్డు, సాయికృష్ణ గ్యారేజ్‌లో ది.02.09.2018న కొట్టి బాల కోటేశ్వర రావు అను అతను తనకు ఉన్నటువంటి ఇన్నోవా కారు ఎపి16టివిసి1899 నెంబరు గల కారును గ్యారేజ్‌లో పెట్టగా రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇన్నోవా కారులోని ఇంజన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన రెండు దొంగతనాలపై బాదితులు ఇబ్రహీంపట్న, పటమట పోలీస్ స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అయా పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడైన విశాఖపట్నం, మధురవాడ మండలంకు చెందిన పోతిన పవన్‌కుమార్(20)ను 12.09.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన విశాఖపట్నం, మధురవాడ మండలంకు చెందిన పోతిన పవన్‌కుమార్(20) న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.06.12.18న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---